ప్రపంచకమ్యూనిస్టులవిజయదుందుభి

మాస్కో సమావేశ నిర్ణయాల చారిత్రాత్మక ప్రాముఖ్యం

సోవియట్ రచయిత పొనోమరోవ్ సమీక్ష

ఉత్తరాదు అతివేగంగా ప్రపంచంలో నిష్టభాత్మకమైన మార్పులు జరిగి పోతున్నాయి. కాలం అంటే మనకున్న భావాలే మారిపోయాయి. పెద్ద పెద్ద మార్పుల్ని తెచ్చే ఘటనలు ఒక్క ఏడాదిలోనే ఎన్నో జరుగుతున్నాయి. ఆ అభివృద్ధి కలగాలం అంటే, మొన్నటివరకూ కొన్ని దశాబ్దాలు పడుతూండేది.

1957 లో కమ్యూనిస్టు, కార్మిక పార్టీల ప్రతినిధుల సమావేశం మాస్కోలో జరిగింది. అదిజరిగి ఇప్పటికి అయిదేళ్ళయింది. ఈ అయిదేళ్ళలో మానవ సమాజం ఎంతో ముందుకు పోయింది. సమాజాభివృద్ధి పథంలో అది సాధించిన పురోగతిని వెనుకకు తిప్పడం సాధ్యం కాదు.

ఆ సమావేశం ఒక ప్రకటన చేసింది. ఒక శాంతిమాని ఫెస్టోను ఆమోదించింది. ఆ సమావేశం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని దిట్టపరచడంలో పెద్ద పాత్రను నిర్వహించింది. దానిలో మూతన విధానాన్ని కూర్చిపెట్టింది. శాంతికోసం, సోషలిజంకోసం నిజంగా నిర్మాణాత్మకములయిన పోరాటాలు సాగిస్తున్న ప్రధానశక్తులయందు విశ్వాసం పదలించడం అవుతుంది.

సమావేశ నిర్ణయాలు మానవ జాతిని సముత్సాహపరుస్తున్నాయి అని శాంతికోసం సాగిస్తున్న పోరాటం విజయవంతం కాగలదని, అయితీరాలనీ చెపుతున్నాయి. యుద్ధోన్మాదులకు వ్యతిరేకంగా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నాయి. ప్రజాసౌకర్య యొక్క సుఖంకోసమూ, అణుయుద్ధం రాకుండా యుద్ధంప్రారంభం కాదడానికి అవకాశం వుండనే వుంటుంది. చరిత్ర కింతకూ కొత్తగా ఏర్పడినదేమంటే - అసంఖ్యాకములయిన, నిర్మాణయుతములయిన శక్తులు యుద్ధానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్నాయి. వాని ఐక్యకార్యాచరణ శాంతిని కాపాడగలదు. సోషలిస్టు శిబిరాన్ని దృఢపరచడం, ప్రపంచ దేశాలన్నింటి పోరాటాన్ని విస్తరింపచేయడం వల్లనే అది జరుగుతుంది. అల్లా చేయడం వల్లనే జాతుల స్వాతంత్ర్యమూ, శాంతి నిజంగా దక్కగలవని మార్క్సిస్టు - లెనినిస్టులు తలస్తున్నారు. సామ్రాజ్యవాదాన్ని బ్రతిమాలి పనిచేయించగలమనే ఆశ కాదిది.

సామ్రాజ్యవాదాని, 'బ్రతిమాలు' తున్నారంటూ అభూతకల్పనలు చేయడంవలన సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనలోని ప్రత్యేక విచ్ఛిన్నమవుతుంది. శాంతికోసం, సోషలిజంకోసం నిజంగా నిర్మాణాత్మకములయిన పోరాటాలు సాగిస్తున్న ప్రధానశక్తులయందు విశ్వాసం సడలించడం అవుతుంది.

సమావేశ నిర్ణయాలు మానవ జాతిని సముత్సాహపరుస్తున్నాయి అని శాంతికోసం సాగిస్తున్న పోరాటం విజయవంతం కాగలదని, అయితీరాలనీ చెపుతున్నాయి. యుద్ధోన్మాదులకు వ్యతిరేకంగా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నాయి. ప్రజాసౌకర్య యొక్క సుఖంకోసమూ, అణుయుద్ధం రాకుండా సాధ్యమగాదు వలసవిధానం నుంచి విముక్తి పొందిన దేశాలు ఇప్పుడు రోజ్జ కూడలిలో వున్నాయి. జాతీయ విముక్తి విప్లవాభివృద్ధికి ప్రజాతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించేటందుకు చేసే పోరాటం ఎక్కువ అనుకూల్యాలను కలిగిస్తుంది. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఇదివరకే బాగా నలిగిన మార్గాలలో సోషలిస్టు పంథానుచేరుకోవచ్చు. ప్రజావ్యవస్థలు ఇంకా పరిశోధించి పరిశీలించవలసి వున్న మార్గాల వెంటా చేరుకోవచ్చు.

అంతర్జాతీయంగా కమ్యూనిస్టులకు నిర్మాణం లేని పరిస్థితులలో, కమ్యూనిస్టు పార్టీలు పాలక పార్టీలు అయిన దశలలో ఈ సమావేశాలు జరిగేయి. ఈ పరిస్థితులలో సోషలిస్టు దేశాల మధ్యా, కమ్యూనిస్టు పార్టీల మధ్యా వుండవలసిన సంబంధాలపై సూత్రీకరణను నిశితీకరించడం అవసరం. చాల ముఖ్యం. సోషలిస్టు వ్యవస్థగల దేశాలకూ, యావత్తు కమ్యూనిస్టు పార్టీలకూ మధ్య సోదర స్నేహం, సమ్మిళిత వికసత్వం, దృఢమైన ఏకీభావం కొనసాగడానికి ఈ సమావేశాలలో రూపొందించబడిన సూత్రాలు ఎంతో సహకరిస్తాయి.

ఈ సమావేశం రూపొందించిన ప్రతి సూత్రమూ ఆచరణలోవున్న మార్క్సిజం-లెనినిజమే. దానిని మొత్తంగా తీసుకొంటే, ఆ సమావేశ నిర్ణయాలు మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం యొక్క పరిణామశీలిత నూతన ఘట్టం వచ్చిందని తెలుపుతాయి. కమ్యూనిస్టు వుద్యమయొక్క వ్యూహాన్ని ఎత్తుగడలను నిర్ణయిస్తున్నాయి.

కమ్యూనిస్టుపార్టీలు ఎంతో ఎక్కువగా సిద్ధాంత విషయాలపై సమాలోచన జరగకుండా ఈ పని చేయడం సాధ్యమే కాదని వేరే చెప్పనక్కర్లేదు. ప్రపంచ కమ్యూనిస్టు వుద్యమం అనుసరిస్తున్న మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాలు సృజనాత్మకంగా విస్తరించేటందుకు 20 వ సోవియట్ కమ్యూనిస్టు పార్టీమహాసభ ప్రోత్సాహం ఇచ్చిందనీ, మన కాలంలో ఎదురవుతున్న అతి ముఖ్యమైన సమస్యలకు మార్క్సిస్టు-లెనినిస్టు వివరణ నివ్వడంలో అది ఛాల ముఖ్యమైన సహాయం చేసిందని సోదరపార్టీలన్నీ ఏకకంఠంతో ఉద్ఘాటించాయి. చరిత్ర ప్రాముఖ్యం గల సోవియటు కమ్యూనిస్టు పార్టీ 20 వ మహాసభ నిర్ణయాలు సోవియట్ కమ్యూనిస్టుపార్టికి, సోవియటు లకు కమ్యూనిజం నిర్మాణానికి ఎంతో ప్రాముఖ్యమైనవే అంతేకాదు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక నూతన దశను సృష్టించాయనీ, మార్క్సిజం - లెనినిజం పునాదిగా అది ఇంకా పురోగమించడానికి తోడ్పడుతున్న దనీ మాస్కో సమావేశంలో పాల్గొన్నవారు తమ ప్రకటనలో చెప్పడం ముఖ్యమని భావించాయిక్కడా.

స్టాలిన్ వ్యక్తిపూజా కాలపు తప్పుడు పద్ధతులను మానుకోవలదని పిడివాద పద్ధతులనూ, రివిజనిస్టులకూ వ్యతిరేకంగా, వారు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నా పోరాడి, అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమానికి ఒక నూతన ఎత్తుగడల విధానాన్ని మాస్కో సమావేశ నిర్ణయాలనూ రూపొందించారు. ప్రస్తుతం పిడివాదపరులు ఆ సమావేశ నిర్ణయాలు మీద దాడి సాగిస్తున్నారు. వానిని తలక్రిందులుచేసి, వ్యాఖ్యానాలు సాగిస్తున్నారు పిడివాదులు జాతీయ దారిద్ర్యాన్నీ, రివిజనిస్టుల అవకాశవాదాన్నీ కూడ చారిత్రిక గతి నిరాకరిస్తూంది సమావేశంలో చేసిన మార్క్సిస్టు - లెనినిస్టు

(మిగతా 4 వ పేజీలో)

కుజగ్రహం వైపుకు వెళ్తున్న రాకెట్

ఇటీవల "మార్స్-1" అంతరిక్ష నౌక నుండి వచ్చిన సమాచారాన్నిబట్టి, అది భూమి నుండి 11,193,000 కి.మీ. దూరం వెళ్ళిందని తెలుస్తుంది.

అది వెళ్తున్న మార్గాన్నిబట్టి పరిశీలించగా మధ్యలో ఎక్కడా మార్పు లేకపోయినట్లయితే, అది అంగారక గ్రహానికి 193,000 కి.మీ. దూరం నుండి వెళ్తుందని నిర్ధారణ అయింది.

నిర్ణయాల పరమసత్యాన్ని ధృవపరుస్తుంది.

సోషలిస్టు శక్తుల చరిత్ర ప్రసిద్ధమైన పురోగతి

గత అయిదేళ్ళలోనూ ప్రపంచ పరిణామగతిలో కనబడే ప్రధానమైన ధోరణి లేమిటి?

మొదటిది సోవియటు కమ్యూనిస్టుపార్టీ నూతన కార్యక్రమం అనే మార్క్సిస్టు లెనినిస్టు కెండా నీడల సోవియటు ప్రజలు కమ్యూనిజాన్ని పూర్తిగా విజయవంతంగా నిర్మించుకుపోతున్నారు. తమ ఆదర్శంతో ప్రపంచంలోని శ్రమజీవి ప్రజల నుత్సాహితులను చేస్తున్నారు. ఏడాదికేడాదికీ సోవియటు యూనియను శాస్త్రీయ తులను యొక్క ఆర్థికబలం పెరుగుతూంది. ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తులలో 20 శాతం సోవియటులలో ఇప్పటికే జరుగుతున్నాయి. అంటే బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలలో ఉత్పత్తి అవుతున్నంత అన్నమాట. మంచి బలీయమయిన పెట్టుబడిదారీ దేశం అమెరికాను సోవియటు యూనియను అందుకొంటూంది. గత అయిదేళ్ళలోనూ సోవియటు యూనియను

(మిగతా 4 వ పేజీలో)

చిత్రజగత్తు

ప్రశాంత సూర్య పరిశోధనలు

సూర్యుడు నిలకడగా, దీపంలాగా వెలిగే గోళంకాదు. ఆ గోళంలో అపారమైన చైతన్యం ఉన్నది. ఉన్నట్టుండి సూర్యగోళంమీద హైడ్రోజన్ బాంబు పేలుళ్ళలాటివి జరుగుతుంటాయి. గోళంనుండి అగ్ని జ్వాలలు అత్యధికలక్షల మైళ్ళ ఎత్తు కెరటాల్లాగా లేచి మళ్ళీ పడిపోతుంటాయి. సూర్యగోళం మీద మచ్చల్లాటివి పుట్టుకొస్తాయి. అవి ప్రమాణంలోనూ, సంఖ్యలోనూ పెరిగిపోతాయి. మళ్ళీ వాటి ఉధృతం తగ్గిపోతుంటుంది. సూర్యుడిలో కలిగే ఈ సంక్షోభాలనూ, వాటి పరిణామాలనూ, తరుగుదలనూ మొదలైన వాటిని శాస్త్రవేత్తలు చాలాకాలంగా పరిశీలిస్తున్నారు.

రాబోయే 1964, 1965 సంవత్సరాలలో సూర్యుడు ప్రశాంతుడవుతాడు అంటే సూర్యగోళంలో కలిగే సంక్షోభం చాలా తక్కువగా ఉంటుంది. 11 సంవత్సరాల రెండున్నర మాసాలకొకసారి సూర్యగోళం ఇలా సౌమ్యమవుతూ ఉంటుంది (మనం వుక్కురం అక్కడి ఈ కాల ప్రమాణమే నేమో?) అయితే సంవత్సరాల చిల్లర కాలంపాటు సూర్యుడిలో సంక్షోభం హెచ్చుకూ వస్తుంది ఆ తరవాత ఆ కళ్ళు పాటు తగ్గుతూవస్తుంది.

సూర్యుడి ఔద్ధత్యం ప్రతిసారీ ఒకే ప్రమాణానికి వచ్చి తగ్గిపోతుందనుకొనక పనిలేదు. 1957 - 58 సూర్యుడు విజృంభించినంతగా గత సూర్యకళ్ళలో ఎన్నడూ విజృంభించలేదట.

రానున్న ప్రశాంతకాలంలో సూర్యుణ్ణి గురించి అంతర్జాతీయ పరిశోధనలు జరుగుతాయి. ఈ పరిశోధనలు ఏ విధంగా వుండేదీ నికోలాయ్ పూష్కోవ్ అనే సోవియటు శాస్త్రవేత్త (సోవియటు పరిశోధనల కమిటీ అధ్యక్షుడు) తెలియజేస్తున్నారు.

సూర్యుడి నుంచి కాంతి కిరణాలతో పాటు, అల్ట్రా వయొలెట్ (అదృశ్య) కాంతి తరంగాలూ, అంతకన్నా సూక్ష్మమైన 'ఎక్స్'కిరణాలూ, కణప్రసారమూ, రేడియో తరంగ ప్రసారమూ కూడా వుంటుంది. సూర్యుడు సౌమ్యంగా ఉన్నప్పుడు వీటి శక్తికూడా తక్కువగానే ఉంటుంది. సూర్యుడిలో జ్వాలలు లేచినప్పుడు భూమిపైన అయస్కాంత సంక్షోభాలు కలుగుతాయి. ధ్రువప్రాంతాలలో ఆరోరా కాంతులు హెచ్చుగా కనిపిస్తాయి. భూమిపైగల గాలి పొరలలో 50-200 మైళ్ళ మధ్య దూరంలో "అయానోస్ఫియర్"లో అంతులేని చైతన్యం కలుగుతుంది.

1964-65 లో జరగబోయే ప్ర

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

రాలలో సూర్యుడు ప్రశాంతుడవుతాడు అంటే సూర్యగోళంలో కలిగే సంక్షోభం చాలా తక్కువగా ఉంటుంది. 11 సంవత్సరాల రెండున్నర మాసాలకొకసారి సూర్యగోళం ఇలా సౌమ్యమవుతూ ఉంటుంది (మనం వుక్కురం అక్కడి ఈ కాల ప్రమాణమే నేమో?) అయితే సంవత్సరాల చిల్లర కాలంపాటు సూర్యుడిలో సంక్షోభం హెచ్చుకూ వస్తుంది ఆ తరవాత ఆ కళ్ళు పాటు తగ్గుతూవస్తుంది.

సూర్యుడి ఔద్ధత్యం ప్రతిసారీ ఒకే ప్రమాణానికి వచ్చి తగ్గిపోతుందనుకొనక పనిలేదు. 1957 - 58 సూర్యుడు విజృంభించినంతగా గత సూర్యకళ్ళలో ఎన్నడూ విజృంభించలేదట.

రానున్న ప్రశాంతకాలంలో సూర్యుణ్ణి గురించి అంతర్జాతీయ పరిశోధనలు జరుగుతాయి. ఈ పరిశోధనలు ఏ విధంగా వుండేదీ నికోలాయ్ పూష్కోవ్ అనే సోవియటు శాస్త్రవేత్త (సోవియటు పరిశోధనల కమిటీ అధ్యక్షుడు) తెలియజేస్తున్నారు.

సూర్యుడి నుంచి కాంతి కిరణాలతో పాటు, అల్ట్రా వయొలెట్ (అదృశ్య) కాంతి తరంగాలూ, అంతకన్నా సూక్ష్మమైన 'ఎక్స్"కిరణాలూ, కణప్రసారమూ, రేడియో తరంగ ప్రసారమూ కూడా వుంటుంది. సూర్యుడు సౌమ్యంగా ఉన్నప్పుడు వీటి శక్తికూడా తక్కువగానే ఉంటుంది. సూర్యుడిలో జ్వాలలు లేచినప్పుడు భూమిపైన అయస్కాంత సంక్షోభాలు కలుగుతాయి. ధ్రువప్రాంతాలలో ఆరోరా కాంతులు హెచ్చుగా కనిపిస్తాయి. భూమిపైగల గాలి పొరలలో 50-200 మైళ్ళ మధ్య దూరంలో "అయానోస్ఫియర్"లో అంతులేని చైతన్యం కలుగుతుంది.

1964-65 లో జరగబోయే ప్ర

— వై. బాలయ్య

విశాలాంధ్ర

అలంకరణ

శోధనలు సూర్యుడిలోని చైతన్యానికీ, భూమిపై ఆ చైతన్యంవల్ల కలిగే సంఘటనలకూ సంబంధించి ఉంటాయట. సూర్యుడు సౌమ్యంగా ఉన్నప్పుడే పరిశోధనలు జరపటం లేదనీ, ఈ పరిశోధనలు సరిగా జరిగినట్లయితే భూమి మీద ఎప్పుడు అయస్కాంతపు "తుఫాను" చెలరేగినా, ఆరోరా కాంతులు ఎప్పుడు తీవ్రతర మయినా, భూమిపై రేడియో ప్రసారాలకు ఎప్పుడు విఘాతం కలిగినా తెలుసుకోవచ్చు.

1957-59 లో 60 దేశాల శాస్త్రవేత్తలు అంతర్జాతీయ భూ భౌతిక పరిశోధనలు చేసినప్పుడు సూర్యగోళంలో చైతన్యం ఉధృతంగా ఉండింది. ఆ పరిశోధనల ఫలితంగా అనేక వింత విషయాలు తెలియవచ్చాయి. వాటన్నిటి లోకీ వింతైన దేమంటే మన భూమి సూర్యుడి వాతావరణంలోనే ఉన్నదనేది! ఇదే నిజమైతే సూర్యగోళంలో కలిగే ప్రతిచిన్న సంఘటన యొక్క ప్రభావమూ మనపై ఉండితీరుతుంది.

ఈ ప్రభావం మనం లోగడ అనుకున్నదానికన్న చాలా హెచ్చుగా కూడా ఉంటుంది.

సూర్యుడినుంచి "ఎక్స్" కిరణాలు ప్రసారమవుతున్న సంగతి ఒకప్పుడెవరికీ తెలియదు. ఈ కిరణాల ప్రభావంవల్ల జరిగే చిత్రాలలో ఒకటేమిటంటే భూమి మట్టూ తిరిగే కృత్రిమ ఉపగ్రహాలు (స్పుత్నిక్‌లు) గతులు తప్పుతున్నాయి! ఇదికూడా దీంతోనే మనకు తెలియవచ్చింది.

ఇటీవల ఇగాన్, బిర్లీ దేశాలలోనూ, కొద్దిగా ఇతర ప్రాంతాలలో భూకంపాలు కలిగాయి. వీటికి సూర్యుడి చైతన్యానికి సంబంధం వుండవచ్చునంటారు.

వచ్చేయేడు ప్రారంభం కాబోయే పరిశోధనలలోనూ, స్పుత్నిక్కులూ ప్రధానపాత్రవహిస్తాయట. భూమియొక్క ప్రసరణలకూ, భూమిపైగల మేఘాధ్యాయనలకూ గమనించటానికి స్పుత్నిక్‌లెంతైనా ఉపయోగపడతాయి. ఇందువల్ల వాతావరణ సూచనలకూ, తుఫాను హెచ్చరికలకూ నిర్దిష్టంగా జరిగే అవకాశం ఉంటుంది.

అయానోస్ఫియర్‌లో జరిగే మార్పులను భూమిమీదనుంచి గమనించటంవల్ల అయానోస్ఫియర్ క్రింది ప్రాంతాలను మాత్రమే గమనించటం సాధ్యమవుతున్నది. స్పుత్నిక్కులపైన తిరిగిన పరికరాలు పంపిన వుపయోగించినట్లయితే అయానోస్ఫియర్ పైభాగాన కలిగే మార్పులను కూడా గమనించే అవకాశం వుంటుంది. ఇందువల్ల ఇంకొక ఉపయోగంకూడా వుంది. అతిదూర ప్రాంతాలకూ అంతరిక్షనౌకలలో ప్రయాణాలు చేసేవారికి సంకేతాలు అందజేయాలంటే ఎలాటి రేడియో తరంగాలు ఉపయోగించవలసి ఉంటుందో కనుగొనగల్గుతారు.

భూమిపై గల అయస్కాంత క్షేత్రాన్ని స్పుత్నిక్కుల సహాయంతో పరిశీలించే కార్యక్రమం కూడా ఉన్నదట. లోగడ 1957-59 పరిశోధనల కాలంలో భూమిపైగల అనేక ప్రాంతాలలో పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలు సూర్యుణ్ణి ఒకదాని తరవాత మరొకటి అంటుకుని విడవకుండా పరిశీలిస్తాయట. 1957-59 నాటి పరిశీలనలతో, జరగబోయే వాటిని పోల్చిచూసి నట్లయితే సూర్యుడి చైతన్యం వల్ల భూమి మీద కలిగిన ఫలితాలేవో తెలిసిపోతుంది.

భూమియొక్క అయస్కాంత కేంద్రాలు ఉత్తర, దక్షిణ ధ్రువ ప్రాంతాలలో ఉన్నాయి. సూర్యుడి నుండి వచ్చే "కణాల" ప్రసారాన్ని కేంద్రాలు బలంగా ఆకర్షిస్తాయి. ఈ రెండు ధ్రువప్రాంతాలలోనూ అదనపు పరిశీలన కేంద్రాలున్నాయి. అక్కడ దురుకొన్న కేంద్రాలను సెలకొల్పి పరిశీలనలు సాగించే ఆలోచన ఒకటి ఉన్నది. ఈ పరిశీలనలవల్ల సూర్యుడు ప్రసారం చేసే 'కణాల' ప్రభావం భూమియొక్క అయస్కాంత క్షేత్రంపై ఎలా ఉండేదీ నిర్ణయించవచ్చు.

సౌమ్య సూర్యుడి పరిశోధనలు పాల్గొనటానికి ఇప్పటికే 40 దేశాలు సంసిద్ధతను తెలిపాయట. దేశాలింకా వచ్చి చేరవచ్చు.

అద్భుతమైన మందు

లట్వియన్ శాస్త్రవిజ్ఞాన పరిమత్తుకు చెందిన ఆర్గానిక్ సింథసిస్ సంస్థ పురోలిడాన్ అనే మందు ఔషధాన్ని తయారుచేసింది. ఇది కోళ్ళకూ, బాతులకూ అంటువ్యాధులు రాకుండా నివారిస్తుంది. వాటికి పెంపే ఆహారంలో కొద్దిగా యీమందు కలిపితే చాలు.

సోవియట్ దేశంలో దాదాపు కోళ్ళ క్షేత్రాలన్నిటిలో యిది ఉపయోగిస్తారు. ఈమందు వాడినప్పుడు కోళ్ళకు అంటువ్యాధులు బాధపోయి, కోళ్ళ ఉత్పత్తి పెరిగింది.

గొర్రెలు, ఆవుదూడలు, పందులు అంటువ్యాధులను నిరోధించడానికికూడా యీ మందు నుపయోగిస్తున్నారు.

బల్గేరియాలో కమ్యూనిస్టు సమాజ సంస్థాపనకై పురోగమనం

బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ విశేషాలు

బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ సోఫియాలో నవంబరు 5 నుండి 14 వ తేదీ వరకూ జరిగింది

63 దేశాల కమ్యూనిస్టు, కార్మికపార్టీల ప్రతినిధివర్గాలు 3 దేశాల ప్రజాస్వామిక పార్టీల ప్రతినిధివర్గాలు యీ మహాసభకు వచ్చాయి

పార్టీ భావికార్యక్రమంగురించి, దేశాభివృద్ధి గురించి ఈ మహాసభ ముఖ్యమైన నిర్ణయాలు చేసింది

బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీలో సభను కార్యదర్శి తోడోర్ ఝుఖ్‌కోవ్ నవంబరు 5 వ తేదీన కేంద్రకమిటీ నివేదికను మహాసభ ముందు పెట్టారు. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన, బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ 7వ, 8వ మహాసభలమధ్య గడచిన దశలో పార్టీ జీవితంలో అనేక మార్పులు వచ్చాయనీ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభ తరువాత, 1961 లో బల్గేరియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ఏప్రిల్ ప్లీనం మహాసభ తరువాత జరిగిన సాంఘికాభివృద్ధిలో ఒక నూతన దశ వచ్చిందని చెప్పారు

తరువాత తోడోర్ ఝుఖ్‌కోవ్ అంతర్జాతీయ పరిస్థితి గురించీ, బల్గేరియా ఎదేశాల విధానం గురించీ సామ్యవాద సమాజ ఛాయితీ, సాంకేతిక ప్రాతిపదికను పెంపొందించేందుకూ, ఆర్థికాభివృద్ధికీ, దేశాన్ని కమ్యూనిజానికి పరివర్తనం గావించేందుకూ బల్గేరియన్ కమ్యూనిస్టు పార్టీ సాగించే కృషిని గురించీ తెలియజేశారు.

1961 80 దశలో బల్గేరియా అభివృద్ధికి ముహాయిదా ఆదేశాల గురించి చెబుతూ, రానున్న రెండు దశాబ్దాలలో సామ్యవాద సమాజ నిర్మాణాన్ని పూర్తిచేసి కమ్యూనిస్టు సమాజంవైపుకు క్రమముగా పురోగమించడమూ, సమాజంలో సామ్యవాద సంబంధాలను పెంపొందించడమూ, ప్రజల కమ్యూనిస్టు చైతన్యాన్ని వృద్ధిచేయడమూ, వారి భౌతిక సాంస్కృతిక అవసరాలను మరింత పూర్తిగా యీడేర్చడమూ, దేశీయవిధానంలో పార్టీ ప్రధాన లక్ష్యాలని తెలియజేశారు

1980 లో జాతీయాదాయం మొత్తం 20,000-21,000 మిలియన్ లేవా అవుతుంది. అంటే, 1960లో కంటె రెట్లు పెరుగుతుంది. అయితే సాలుకు 8 శాతం చొప్పున పెరుగుతుంది. పారిశ్రామికోత్పత్తి సాలుకు 10 శాతం చొప్పున 6 నుండి 7 రెట్లువరకూ ఎక్కువవుతుంది.

ఈ దశలో థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని ఎక్కువచేసి విద్యుచ్ఛక్తి వుత్పత్తిని పెంచడం చాలా ముఖ్యం ఈ సందర్భంగా బొగ్గు వుత్పత్తిని 1960 లోని 17,147 వేల టన్నులనుండి 1980 నాటికి 80,000 - 84 000 వేల టన్నులకు పెంచాలి పెట్రోలు వుత్పత్తి 200 వేల టన్నులనుండి 1980 నాటికి దాదాపు 40 లక్షల టన్నులకు పెరగాలి విద్యుచ్ఛక్తి వుత్పత్తి దాదాపు 5,500 కోట్ల కిలోవాట్ గంటలకు చేరుకోవాలి దిగుమతి చేసుకోబడే విద్యుచ్ఛక్తితోసహా ద్వితీయ దశాబ్దాంతానికి దేశంలో దాదాపు 6,500 కోట్ల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి వాడకమవుతుంది

ఫెర్రస్ లోహాల సమస్య పరిష్కరించబడాలి పోత ఇనుము 1960 లోని 132 వేల టన్నులనుండి 1980 నాటికి దాదాపు 4000-4500 వేల టన్నులకు ఉత్పత్తి పెరగాలి ఉక్కు 253 వేల టన్నులనుండి 4500-5,000 వేల టన్నులకూ, రోల్డ్ ఫెర్రస్ లోహాల ఉత్పత్తి 193 వేల టన్నులనుండి దాదాపు 3600 4000 వేల టన్నులకూ పెరగాలి.

నాన్ ఫెర్రస్ లోహాలు యీ ఓగుపు విధంగా పెరగాలి సీసం 40,406 టన్నుల నుండి 147,005 టన్నులకు, తుత్తునాగం 13,909 టన్నుల నుండి దాదాపు 87,000 టన్నులకు, రాగి 14,044 టన్నుల నుండి దాదాపు 70,000 టన్నులకు పెరగాలి.

యంత్ర నిర్మాణంలో హంగేరి పరిశ్రమల ఉత్పత్తి 16-17 రెట్లు, రసాయనిక పరిశ్రమ 20 రెట్లు పెరుగుతాయి వివిధ రకాల ప్లాస్టిక్కులు, కృత్రిమ దారం, కృత్రిమ రబ్బరు ఎరువులు మొదలైనవాటి వుత్పత్తి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతారు

1980 నాటికి శ్రమ ఉత్పాదక శక్తి అయిదురెట్లు పెరుగుతుంది.

రాబోవు 20 ఏళ్ళ దశలో పార్టీ, ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తాయి. బల్గేరియాలో ప్రత్యేకంగా ద్రాక్షపళ్ళు, కూరగాయలపంట పట్ల ఎక్కువశ్రద్ధ వహిస్తారు. ఎందుకంటే వాటికి వాతావరణమూ, నేల అనుకూలమైనవి. ఈ దశలో మొత్తం పంట 25 రెట్లు, మొక్కల పెంపకం 22 రెట్లు, పశుపోషణ సుమారు 8 రెట్లు పెరుగుతాయి.

బల్గేరియాలో విద్య యీ 20 ఏళ్ళ దశలో అభివృద్ధిమైన స్థాయికి అభివృద్ధి కావాలి. 1980 నాటికి విద్యాసంస్థల సంఖ్య దాదాపు 2,400,000 కావాలి అంటేకనాభాలో ప్రతిలక్షకూ ఒకడు విద్యార్థి అయి వుంటాడు 1965 సంవత్సరాంతానికి కి తరగతి వరకూ నిర్బంధవిద్య ప్రవేశపెట్టబడి 1980 నాటికి నిర్బంధ, సెకండరీ విద్య ప్రవేశ పెట్టడానికి తగు పరిస్థితులు వుంటాయి 1980 నాటికి విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఖ్య దాదాపు 2,30,000 అవుతుంది. వారిలో 54 శాతం విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యాలయాలలో చదువుకుంటూ వుంటారు

కేపిటల్ పెట్టుబడులను సరిగ్గా, త్వరగా అభివృద్ధి చేయడం యీ లక్ష్యాల సాధనకు అత్యంత ముఖ్యం 20 ఏళ్ళ దశలోని చివరి అయిదేళ్ళలో కేపిటల్ పెట్టుబడులు ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో కంటె 5 రెట్లు ఎక్కువవుతాయి

తలసరి ఉత్పత్తి పెరగుదలగురించి ప్రధాన కార్యదర్శి వివరాలు తెలియజేశారు బల్గేరియాలో ప్రజల 1910 లో తలసరి ఆదాయం 563 లేవా అయితే 1980 లో 2,160 లేవా అవుతుంది తలఒక్కంటికి విద్యుచ్ఛక్తి ఈనాటి 593 కు బదులుగా 5,700 కిలోవాట్ గంటలు, రోల్డ్ ఫెర్రస్ లోహం నేటి 24 5 కు బదులు 370 కిలోగ్రాములు, పళ్ళు, ధాన్యం నేటి 152 కు బదులు 320 కిలోగ్రాములు, మాంసం 32 కు బదులు 90 కిలోగ్రాములు అవుతుంది

శ్రామిక ప్రజల సంక్షేమం 1900 నాటికి ఎలా వుంటుందో కార్యదర్శి తెలియజేశారు పని గంటలు రోజుకు 7 కూ తరవాత 6 గంటలకూ, ఆరోగ్యానికి అనుకూల పరిస్థితుల్లో పని చేసేవారికి 4 గంటలకూ తగ్గించబడతాయి జీతంతో వార్షిక సెలవు పొడిగించబడుతుంది ప్రధానమైన పన్నులు క్రమంగా రద్దుచేయబడతాయి పెన్షన్లు ఎక్కువవుతాయి బాలురకూ విద్యార్థులకూ ఆయా భత్యములను క్రమంగా ప్రభుత్వమే భరిస్తుంది. విద్యార్థులకు క్రమ క్రమంగా ఉదయం పూట, మధ్యాహ్నం పూట, తరవాత రాత్రులూ ఉచితంగా భోజనాలు పెడతాయి. తరవాత ఉచితంగా బట్టలూ, పుస్తకాలు మొదలైనవి యిస్తారు.

రెండవ పంచవర్షం మధ్యనుండీ ఆరోగ్యానికి అనుకూలమైన పరిస్థితులలో పనిచేసేవారికి ఉచితంగా మధ్యాహ్నం పూట భోజనాలు పెడతారు 1980 నాటికి కర్మాగారాలు, ఆఫీసులు, వ్యవసాయ క్షేత్రాలు - వీటన్నిటిలో మధ్యాహ్నపు భోజనాలు ఉచితంగా పెడతారు ప్రతి 100 కుటుంబాలకూ కనీసం 150 బైర్లెన్ సెట్లు, 97 టెలివిజన్ సెట్లు, 96 వేష్యూమ్ క్లీనర్లు, 100 రిఫ్రిజిరేటర్లూ వుంటాయి పట్టణాల నిర్మాణాని, ప్లానింగునూ, ఆరోగ్య - పారిశుధ్యాలకూ, పాంస్కృతిక అభివృద్ధికీ అత్యధికంగా నిధులు ఖర్చుచేయబడతాయి ప్రతి 390 మంది ప్రజలకూ ఒక డాక్టరు చొప్పున వుంటారు.

"ముప్పయిదాఆదేశాలలో తెలుసుకోబడిన లక్ష్యాలవాస్తవికమైనవి దేశపు సంపదనూ, పరిశ్రమ, భౌతిక సాంకేతిక అభివృద్ధి స్థాయి సుశిక్షితులైన నిపుణులు, సమసామ్యవాద సంపదల పెరుగుదల - వీటన్నిటినీ యీ ముప్పయిదా తయారు చేసేటప్పుడు దృష్టిలో పెట్టుకోవడమైంది" అన్నారు పార్టీ కార్యదర్శి

రూకలొస్తె నూకలొస్తమ్

— వీరిశెట్టి అచ్యుతరావు

— కంఠ్రావు